# నూతన యెరూషలేము

ప్రక 21:27

1. నూతన యెరూషలేము పరిశుద్ధ పట్టణము.
2. తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తె వలె సిద్ధపడియున్నది.
3. పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగి వచ్చుచున్నది.
4. దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది.
5. ఆయన వారితో కాపురముండును.
6. వారు ఆయన ప్రజలైయుందురు.
7. దేవుడు తానే వారి దేవుడై యుండి వారికి తోడైయుండును.
8. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును.
9. మరణము ఇక ఉండదు.
10. దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు.
11. మొదటి సంగతులు గతించిపోయెను.
12. సింహాసీనుడైన వాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాను అని చెప్పెను.
13. ఈ మాటలు నమ్మకములును, నిజమునై యున్నవి. గనుక వ్రాయుమని చెప్పెను.
14. నేనే అల్ఫాయు ఒమేగయు అనగా ఆదియు అంతమునై ఉన్నవాడను.
15. దప్పిగొనువానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును.
16. జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును.
17. నేనతనికి దేవుడనై యుందును. అతడు నాకు కుమారుడై ఉండును.
18. పిరికివారు, అవిశ్వాసులు, అసహ్యులు, నరహంతకులు, వ్యభిచారులు, మాంత్రికులు, విగ్రహారాధికులు, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు.
19. ఇటు రమ్ము పెండ్లి కుమార్తెను అనగా గొఱ్ఱెపిల్ల యొక్క భార్యను నీకు చూపెదను.
20. ఆత్మ వశుడనై యున్న నన్ను ఎత్తైన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి యెరూషలేమను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమ గలదై పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగి వచ్చుట నాకు చూపెను.
21. దాని యందలి వెలుగు ధగ ధగ మెరయు సూర్యకాంతము వలె అమూల్య రత్నమును పోలియున్నది.
22. ఆ పట్టణము ఎత్తైన గొప్ప ప్రాకారమును పంద్రెండు గుమ్మములును ఉండెను.
23. ఆ గుమ్మముల వద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి.

24. ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల నామములు. ఆ గుమ్మముల మీద వ్రాయబడి
25. తూర్పు వైపున మూడు గుమ్మములు ఉత్తర వైపున మూడు గుమ్మములు దక్షిణ వైపున మూడు గుమ్మములు పశ్చిమ వైపున మూడు గుమ్మములున్నవి.
26. ఆ పట్టణ ప్రాకారము పండ్రెండు పునాదులు గలది. ఆ పునాదుల పైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపొస్తలుల పేర్లు కనబడుచున్నవి.
27. ఆ పట్టణమును దాని గుమ్మములును ప్రాకారమును కొలుచుటకై నాతో మాటలాడు వాని యొద్ద బంగారు కొలకర్ర ఉండెను.
28. ఆ పట్టణము చచ్చౌకముగ నైనది.
29. దాని పొడుగు దాని వెడల్పుతో సమానము.
30. అతడు ఆ కొలకర్రతో పట్టణమును కొలువగా ఏడు వందల ఏబది కోసులైనది.
31. దాని పొడుగును ఎత్తును వెడల్పును సమానము.
32. ప్రాకారమును కొలువగా అది మనుష్యుని కొలత చొప్పున నూట నలువది నాలుగు మూరలైనది. ఆ కొలత దూత కొలతయే.
33. ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను.
34. పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమానమైన శుద్ధ సువర్ణముగా ఉన్నది.
35. పట్టణపు ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరింపబడి యుండెను.
36. మొదటి పునాది సూర్యకాంతపు రాయి. రెండవది నీలము, మూడవది యమునా, నాలుగవది పచ్చ, ఐదవది వైఢూర్యము, ఆరువది కెంపు, ఏడవది సువర్ణ రత్నము, ఎనిమిదవది గోమేధికము తొమ్మిదవది పుష్యరాగము, పదియవది సువర్ణల శునీయము, పదకొండవది పద్మరాగము, పండ్రెండవది సుగంధము.
37. దాని పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు. ఒక్కొక్క గుమ్మము ఒక్కొక్క ముత్యముతో కట్టబడియున్నవి.
38. పట్టణపు రాజ వీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది.
39. దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు.
40. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు.
41. ఆ పట్టణములో ప్రకాశించుటకు సూర్యుడైనను, చంద్రుడైనను దానికక్కర లేదు.
42. దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది.
43. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము.
44. జనములు దాని వెలుగు నందు సంచరింతురు.
45. భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొని వత్తురు.
46. అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటి వేళ ఏ మాత్రమును వేయబడవు.

47. జనములు తమ మహిమను ఘనతను దానిలోనికి తీసికొని వచ్చెదరు.

48. గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథంలో వ్రాయబడిన వారై దానిలో ప్రవేశింతురు.

49. నిషిద్ధమైనదిఏదైనను అసహ్యమైన దానిని అబద్ధమైన దానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపరు.